నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 30 నవంబర్ 2023 | JANAGAON | 3
THURSDAY, NOVEMBER 30, 2023

## రైతులను ఆగం చేయడానికి కాంగ్రెస్ కుట్ర..



చిల్పూరు, నవంబర్ 29 : కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు అంటుండ్రు. ఆ ముచ్చటే వద్దు. ఆ పార్టీని నమ్మితే రైతులు గోసపడాల్సిందే. పదేళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో రాత్రి పూటనే ఎవుసానికి కరెంట్ ఇచ్చేది. వచ్చిరాని కరెంట్, లోవోల్టేజీతో చాలా ఇబ్బందులు పడ్డం. సరైన సబ్‌స్టేషన్లు లేకపోవడం, ఒకేసారి మోటర్లు ఆన్‌చేస్తే లోడ్‌పడి ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోయేది. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ సారు 24 గంటలు కరెంటు ఇస్తున్నడు. లైన్లు బాగుండడంతో మోటర్లు కాలుతలేవు. వీలున్నప్పుడు పొలం కాడికి పోయి నీళ్లు పెట్టుకుంటున్నం. పంట పెట్టుబడికి రైతుబంధు, మా కోసం రైతుబీమా ఇత్తాండు. ఏటా రెండు పంటలు సంతోషంగా పండిస్తున్నం. రేవంత్‌రెడ్డికి ఎవుసంపై ఏం తెలువదు. 3 గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లంటూ ఏవేవో మాట్లాడుతున్నడు. రైతులను ఆగం చేయడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తున్నది. వారి మాటలను మేము నమ్మం. కారు గుర్తుకే ఓటేస్తం.

–ముక్కెర వీరారెడ్డి,
రైతు వెంకటాద్రిపేట

- మధ్య పేజీలో

# కాపాడినోళ్లనే కాపాడుకుంటం..

## కాంగ్రెస్ అంటే దళారుల రాజ్యం

### మంచిగైన ఎవుసం పాడైతది.. భూముల విలువ పడిపోతది

కరెంటు లేకుంటే అరిగోస పడుతం.. మా బతుకులను మళ్లీ ఆగం చేసుకోం

కేసీఆరే కంటికి రెప్ప.. కడుపున వెట్టుకొని కాసుకుంటున్న బీఆర్ఎస్ వెంటే ఉంటం

స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు





*'కాంగ్రెసోళ్లుగాని, బీజేపోళ్లుగాని ఏనాడన్న రైతులను పట్టించుకున్నరా? సాగునీళ్లు, పెట్టుబడి సాయం ఇయ్యాలన్న ఆలోచన చేసిన్రా..? ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్, కరెంటన్న ఇచ్చిందా? నీళ్లు లేక భూములన్ని పడావుపడ్డయ్.. రైతులు కూలీలై పనుల్లేక వలసపోయిన్రు.. తెలంగాణ వచ్చినంకనే ఎవుసం బాగుపడ్డది.. భూములన్నీ పచ్చబడ్డయ్.. భూముల విలువ కూడా పెరిగింది. రైతుల మొఖం తెలివైంది. చేతిల నాలుగు పైసలు కనవడుతున్నయ్. ప్రతి ఊల్లె ఏదోఒక పనిదొరుకుతాంది.. ఇంత మంచిగైనంక మళ్ల కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అంతా ఆగమైతది.. మంచిగ కట్టుకున్న ఇంటిని ఇచ్చగొట్టినట్లయితది. రైతులను.. అన్నివర్గాల ప్రజలను కాపాడుకున్న కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను కాపాడుకుంటం' అంటున్నారు రైతులు.. వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఆర్‌ను కాదనుకుంటే నోటి కాటి బుక్కను నేలపాలు చేసుకున్నట్లేనని స్పష్టం చేస్తున్నారు.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 29

# నేడే పోలింగ్..

2

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు
- పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతో తరలిన ఆర్వోలు, సిబ్బంది
- జిల్లాలో ఓటర్ల సంఖ్య 7,37,753
- జనగామ సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2,37,108 మంది
- స్టేషన్‌ఘన్‌పూర్ సెగ్మెంట్‌లో ఓటర్లు 2,49,155 మంది
- పాలకుర్తి సెగ్మెంట్‌లో ఓటర్లు 2,51,490 మంది



జనగామ నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న ఆర్వోలు, సిబ్బంది

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈవీఎంలు, ఎన్నికల సామగ్రితో అధికారులు, సిబ్బంది పోలింగ్ బూత్‌లకు బుధవారం సాయంత్రమే చేరుకున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, నియోజకవర్గాల పరిధిలో మొత్తం ఓటర్లు 7,37,753 మంది ఉన్నారు. ఇందుకోసం 861 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాలపై ఎన్నికల అధికారులు, పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

*- జనగామ, నవంబర్ 29 (నమస్తేతెలంగాణ)*

# బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

- విపక్షాల కుయుక్తులను అడ్డుకోవాలి
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

9



కడియం శ్రీహరిని కలిసి మద్దతు తెలుపుతున్న గుమ్మడవెల్లి వడ్డెర సంఘం నాయకులు